# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 441 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,ఆదివారం.17.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## ఆదివారమే ఉపరాష్ట్రపతి ఎన్నిక! అభ్యర్థిపై ఉత్కంఠ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్కడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం (ఆగస్టు 17న) ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఇక ఇప్పుడు కాబోయే ఉపరాష్ట్రపతి ఎవరు అన్న అంశంపైనే విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్ డి ఏ) కూటమికి చెందిన అభ్యర్థే గెలుపొందే అవకాశాలు ఉన్నందున.. ఆ కూటమిలో జరుగుతున్న కసరత్తు ఆసక్తికరంగా మారింది.

## రాష్ట్ర ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

తెలంగాణ : సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. మానవ జీవితంలో 'భగవద్గీత' బోధనలు అత్యంత ప్రభావవంతమైనవని, ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు మన జీవితాల్లో కొలువై ఉంటారని అన్నారు. శ్రీ మహా విష్ణువు దశావతారాలలో శ్రీకృష్ణావతారం ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని గుర్తు చేశారు. దుష్ట సంహారానికి మానవ రూపంలో అవతరించిన శ్రీకృష్ణుడు, మానవాళికి అత్యవసరమైన భగవద్గీతను ప్రసాదించారని పేర్కొన్నారు. కృష్ణ భగవానుడి కృప, కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రార్థించారు.

## గుంటూరుజిల్లా పెదనందిపాడులో సహాయ నిరాకరణ ఉద్యమం పాల్గొన్న మంత్రి లోకేష్



**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 16**

సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా గుంటూరు, తెనాలిలో పోరాటాలు జరిగాయి. క్విట్ ఇండియాలో తెనాలికి సంబంధించిన వారు పాల్గొన్నారు, వారిలో ఏడుగురు ప్రాణత్యాగాలు చేశారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పర్వతనేని వీరయ్యచౌదరి, కన్నెగంటి హనుమంతు తవణంపల్లి అమృతరావు వంటి గొప్పవారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. కులం, మతం కంటే దేశభక్తి గొప్పది.

## యుపిక్స్ కేసులో ముగ్గురు అరెస్టు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన యుపిక్స్ చీటింగ్ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన త్రిపురమల్లు శ్రీనివాసరావు, కలవకొల్లు దిలీప్ కుమార్ యుపిక్స్ మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం సత్యనారాయణపురం ఆదిశేషయ్య వీధిలో యుపిక్స్ క్రియేషన్ కంపెనీలో హాలీవుడ్ సినిమాలకు యానిమేషన్ వర్క్‌లు జరుగుతున్నాయని, ఇది ఇంటర్ నేషనల్‌గా ఏర్పడిన కంపెనీ అని, దీనిలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు ఇస్తామని చెప్పి సుమారు రూ.20 కోట్ల వరకు పెట్టుబడి పెట్టించి మోసం చేశారు. బాధితుల ఇచ్చిన ఫిర్యాదులపై సత్యనారాయణపురం పోలీసులు కేసులు నమోదు చేశారు. దీనిపై ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు ఆదేశాల మేరకు డిసిపి కె.తిరుమలేశ్వర రెడ్డి ఆధ్వర్యాన నార్త్ ఏసిపి డాక్టర్ స్రవంతి రారు విచారణాధికారిగా, నలుగురు సిఐలు, సిబ్బందితో ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు.

## స్వతంత్ర భారత్ నా పుట్టినిల్లు..!

### (చుంచు కుమార్ ఆలోచనలతో)



స్వతంత్రం వచ్చిందని సభలు కట్టి సత్కారమిచ్చి,
చొక్కా మడిచి చప్పట్లు కొట్టి సరిపెట్టకుము రా!
సాధించినదే శిఖరమని సంతోషం పంచుకుంటే
మన పోరాట రక్తం రోడ్డుపై వృథా అవుతుందురా!
శ్రీశ్రీ కలం ముందే గర్జించింది
"స్వేచ్ఛా స్వప్నం సాకారం కాగానే
స్వార్థపు సింహాసనం పెంచుకుంటారు" అని!
ఎనభై ఏళ్ళు కాకముందే కళ్ళముందు ఆ దృశ్యం!
స్వాతంత్ర్య యోధుల జెండాలు ఎక్కడ?
కాంగ్రెస్ జాడ, కమ్యూనిస్టు జాడ – గాలిలో కలిసెనా?
ప్రాంతీయత అనే పాము మధ్యలో పాకి
మన ఐక్యత గుండెలో విషం చిమ్మిందిరా!
సంపదల పంట మేడల్లో ఎగిసి,
దరిద్రపు పంట గుడిసెలో కుళ్ళి,
అగ్రకుల పాలన జెండాలు రెపరెపలాడగా
క్రిందికుల కడుపులు గాలితో నిండుతున్నాయి!
ఓ స్వతంత్రమా! నీ రూపం ఇలా ఉంటుందని
శ్రీశ్రీ కలంలో ముందే ప్రతిబింబమైందురా!
మద్యం ఏరులై గల్లీల్లో పారగా,
ప్రజలు వ్యసనాల మడుగులో మునుగుతూ,
కులాల యుద్ధపు బలి పీఠాలపై రక్తం కారుతోంది!
కాశ్మీర్ గెలిచామా? మణిపూర్ కాపాడామా?
పెహల్గామ్ కీర్తి నిలిపామా?
హత్యలు – మానభంగాలు
ఇది స్వతంత్రం కాదు, ఇది కార్పొరేట్ రాజ్యం!
తెల్లోడైనా, నల్లోడైనా–
సంపద మాత్రం పైకే చేరింది,
దరిద్రం మాత్రం క్రిందికే కట్టిపడేసింది!
విద్యావంతులు విదేశాల్లో వెలుగుతారు,
మూఢత్వం మాత్రం స్వదేశంలో చీకటిని పంచుతుంది!
నాయకుల నాటకాల వేదికపై
ప్రజల భవిష్యత్తు నాటకం ఆడబడుతుంటే
మనమేమో చప్పట్లు కొడుతూ
"స్వతంత్ర భారత్ కీ జై!" అని పాడుతున్నాం!

## హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే.. రేవంత్‌రెడ్డి ప్రశంసలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీని ప్రపంచ ఐటీ కేంద్రంగా మార్చిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిన్న మాదాపూర్‌లోని హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ ప్రాపర్టీ షోలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 1990లలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ప్రాజెక్టును ఊహించి, అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. "కొందరు గుర్తించబడతారు, మరికొందరు గుర్తించబడరు. కానీ హైటెక్ సిటీ అభివృద్ధికి ఉన్న క్రెడిట్ చంద్రబాబు నాయుడుకే దక్కాలి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయంగా ప్రత్యర్థులు అయినప్పటికీ రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య ఒక ప్రత్యేక బంధం ఉంది. పాలన గురించి చాలామంది యువ రాజకీయ నాయకులకు,



రేవంత్‌కు కూడా నేర్పించిన ఘనత చంద్రబాబుకే ఉందని చెబుతారు. హైదరాబాద్ ఐటీ పరిశ్రమకు వెన్నెముకను నిర్మించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. రేవంత్ రెడ్డి బహిరంగంగా చేసిన ఈ ప్రశంస, హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు విధానాలు ఎంతగా ప్రభావం చూపాయో చాటి చెప్పింది.

## వచ్చే నెల నుంచి బ్యాగుల్లో రేషన్ బియ్యం?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుంది. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి శుభవార్త చెప్పబోతుందని సమాచారం. మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేశారు కనుక.. ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది. వచ్చె నెల అనగా సెప్టెంబర్ నుండి రేషన్ పంపిణీ తిరిగి ప్రారంభం కాబోతుంది. ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ బ్యాగులను ఇవ్వనుంది. ఈ బ్యాగుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఉంటాయని తెలుస్తోంది. ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ డిపోలకు చేరాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలోరేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన బ్యాగులను ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ బ్యాగును బయట కొనాలంటే రూ.50 వరకు ఉంటుంది. ఈ బ్యాగులపై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల ఫొటోలతో పాటుగా.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉంటుంది. అలానే ఈ బ్యాగు మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు




సంబంధించిన వివరాలను కూడా ముద్రించారు.

## రష్యా చమురు కొనుగోలు దారులపై సుంకాలు లేవు ట్రంప్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

అలస్కాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య కీలక సమావేశం జరిగింది. ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై ఈ భేటీలో చర్చించారు. ఈ భేటీ అనంతరం ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలుదారులపై ప్రస్తుతానికి సుంకాల పెంపు లేదని స్పష్టం చేశారు. రష్యన్ భాగస్వాములపై సుంకాలు ప్రస్తుతానికి అవసరం లేదన్నారు. ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేసిన తర్వాతే టారిఫ్ లపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.




# జాతి గర్వించదగిన నేత వాజ్ పేయ్'

## భాజపా బూత్ కమిటీ అధ్యక్షులు అశోక్ కుమార్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.భారతజాతి గర్వించదగిన నేత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయ్ అని భాజపా బూత్ కమిటీ అధ్యక్షులు సి అశోక్ కుమార్ కొనియాడారు.శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వాజ్ పేయ్ 7 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రధానిగా వాజ్ పే దూరదృష్టి వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. భారతజాతికి శాంతి మంత్రం జపించడమే కాదు యుద్ధ తంత్రం కూడా తెలుసని నిరూపించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మహేష్ గౌడ్ పత్తి ఆంజనేయులు, రఘు,తిరుపతి,డి.నరసింహ,ర మేష్,ఎం.నరేష్,నవీన్ గౌడ్,బడే సాబ్,రాములు,ఓంకార్,ఎం.కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# శనివారం అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16

అటల్ బిహారీ వాజ్‌పేయ్ భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా, రాజకీయ నాయకుడిగా, కవిగా, రచయితగా, వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి. ఆయన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) స్థాపక సభ్యుల్లో ఒకరు. రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువనే గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయనొకరు. దాదాపు ఆరేళ్లపాటు ప్రధానిగా భారత దేశాన్ని పరిపాలించారు. ఆగస్టు 16న వాజ్‌పేయ్ వర్ధంతి.

# తండ్రి అప్పు చెల్లించలేదని బాలికను కిడ్నాప్, రక్షించిన పోలీసులు




ప్రకాశం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 16

ప్రకాశం జిల్లా చీమకుర్తిలో ఓ బాలికను పోలీసులు రక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని ఇంటికి వెళ్తున్న 8వ తరగతి విద్యార్థిని ఓ వ్యక్తి అపహరించాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన పోలీసులు వెంటనే 2 గంటల వ్యవధిలో అపహరించిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. తండ్రి బాకీ చెల్లించకపోవడంతో నిందితుడు బాలికను అపహరించినట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు. ఎస్పీ బాలికతో మాట్లాడి అవగాహన కల్పించారు.

# కలెక్టర్ చొరవ సైగ భాషలో జాతీయ గీతాలాపన




కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 16

కరీంనగర్ పరేడ్ గ్రౌండ్లో నిన్నటి స్వాతంత్ర్య వేడుకల్లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. నోరు తెరవకుండానే సైగ భాషలో జాతీయ గీతాలాపన చేశారు. దీనికి కారణం కలెక్టర్. తమ వద్దకు వచ్చే మూగవారి సమస్యలు అర్థం చేసుకునేందుకు వీలుగా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అధికారులకు సైన్ లాంగ్వేజ్పై ఆమె శిక్షణ ఇప్పించారు. తానూ నేర్చుకున్నారు. మూగవారి పట్ల కలెక్టర్ చొరవపై ప్రశంసలు వస్తున్నాయి.

# ఖరీఫ్‌లో ఆటుపోటు

గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు, పల్నాడు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఆది నుంచి ఇప్పటి వరకు అనేక ఆటుపోట్లు ఎదురయ్యారు. పల్నాడు జిల్లాలో జూన్‌లో వర్షాభావం ఏర్పడింది. జులైలో వర్షాలు ఆశాజనంగా ఉన్నా కాల్వలకు నీరు విడుదల తేదీలు ఖరారు కాకపోవడంతో సేద్యం ముందుకు సాగలేదు. ఆగస్టులో మళ్లీ 10 రోజులు వర్షాలు కురకపోయినా 11వ తేదీన ప్రారంభమైన వర్షాలు 14వ తేదీ వరకు కొనసాగాయి.

# మేడ్చల్ అక్రమ సరోగసీ రాకెట్‌లో సంచలనాలు ఏకంగా 6 ఫెర్టిలిటీ కేంద్రాలతో లింకులు!



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 16

సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ దారుణాలు మరువక ముందే మరో ఘటన మేడ్చల్ జిల్లాలో వెలుగు చూసింది. అక్రమ సరోగసీ వ్యవహారంలో మొత్తం ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు మొత్తం 8 మంది కమర్షియల్ సరోగసీ, అక్రమ ఎగ్ ట్రేడింగ్ చేస్తూ శుక్రవారం (ఆగస్ట్ 15) పట్టుబడ్డారు. పేదింటి యువతులకు గేలం వేసి వారిని సరోగసీ, అండాల దానానికి ఒప్పించి, అందుకు ఖరీదు కట్టి జోరుగా దందా సాగిస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంలో మరికొన్ని సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు 8 మందిని అరెస్టు చేసి, రిమాండ్ కి తరలించారు. ప్రధాన నిందితురాలు నర్రెద్దుల లక్ష్మిరెడ్డి అలియాస్ లక్ష్మి (45) ఏ1గా.. కుమారుడు నరేందర్ రెడ్డి (23) ఏ2 నిందితులుగా ఉన్నారు. ఈ 8 మందిలో ఆరుగురు సరోగెంట్ తల్లుల చేత నిందితురాలు లక్ష్మ ప్రామెసరి బాండ్ రాయించుకుంది. పిల్లలను కని ఇచ్చే సరోగెంట్ తలులకు ఐదు నుంచి నాలుగు లక్షలు మాత్రమే ఇచ్చేలా ముందే నిందితురాలు లక్ష్మి వారితో ఒప్పందం కుదుర్చుకునేది. అయితే సరోగసి తల్లిదండ్రుల నుంచి మాత్రం 20 నుంచి 25 లక్షల రూపాయల వరకు లక్ష్మి వసూలు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. గతంలో పిల్లల విక్రయాలు సరోగసి కేసులో లక్ష్మని ముంబై పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. అయినా తీరు మార్చుకోని లక్ష్మి మళ్లీ పాత పద్ధతిలోనే నేరాలకు పాల్పడుతుంది. జైలు నుంచి విడుదలైన తర్వాత తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన లక్ష్మి ఆమె కుమారుడు, కూతురు తిరిగి అదే దందా కొనసాగిస్తున్నారు. పోలీసుల సోదాల్లో ఘటనా స్థలంలో ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, గర్భాదారణ మందులు, హార్మోన్ ఇంజక్షన్లు భారీగా పట్టుబడ్డాయి. అలాగే పలు ఐవిఎఫ్ సెంటర్‌లకు వెళ్లిన దంపతుల వివరాలను ఏజెంట్ల ద్వారా లక్ష్మి సేకరిస్తున్నట్లు అక్కడి ఆధారలను బట్టి తెలుస్తుంది. లక్ష్మి ఇంట్లో హెగ్డే హాస్పిటల్ తో సహా అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఈవీఎఫ్ ఐవిఎఫ్, ఫర్టి కేర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్‌లకు సంబంధాలు ఉన్నట్లు ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐవీఎఫ్ హాస్పిటల్స్ తో లక్ష్మికి ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# జీఎస్టీలో భారీ సంస్కరణలుఇక రెండే పన్ను శ్లాబులు సామాన్యుడికి భారీ ఊరట

జీఎస్టీలో భారీ మార్పులకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన
ఇకపై 5 శాతం, 18 శాతం రెండు ప్రధాన శ్లాబులు మాత్రమే
సిగరెట్లు, గుట్కా వంటి వాటిపై 40 శాతం ప్రత్యేక పన్ను
28 శాతం శ్లాబులోని 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబు పరిధిలోకి
సామాన్యులకు మేలు చేస్తుందంటున్న ఆర్థిక నిపుణులు
త్వరలో నిర్ణయం తీసుకోనున్న జీఎస్టీ మండలి




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 'డబుల్ దీపావళి' హామీ కార్యరూపం దాల్చనుంది. దేశ పరోక్ష పన్నుల విధానంలో సంచలన మార్పులకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఉన్న పలు జీఎస్టీ శ్లాబుల స్థానంలో కేవలం రెండే శ్లాబులను కొనసాగించాలనే కీలక ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఇది అమల్లోకి వస్తే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు వాడే అనేక వస్తువుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

కొత్త విధానం ఎలా ఉండనుంది?

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, కొత్త విధానంలో కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన పన్ను శ్లాబులు మాత్రమే ఉంటాయి. ప్రస్తుతం 12 శాతం శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను 5 శాతం పరిధిలోకి తీసుకురానున్నారు. అదేవిధంగా, అత్యధికంగా 28 శాతం పన్ను ఉన్న శ్లాబులోని 90 శాతం వస్తువులను 18 శాతం శ్లాబులోకి మార్చనున్నారు. దీంతో ఏసీ, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ వంటి గృహోపకరణాల ధరలు తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి.

అయితే, పొగాకు, గుట్కా, సిగరెట్లు వంటి హానికరమైన, విలాసవంతమైన వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధించాలని ప్రతిపాదించారు. ఈ జాబితాలో కేవలం 5 నుంచి 7 వస్తువులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. గతంలో మాదిరిగానే పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. వజ్రాలు, విలువైన రాళ్ల వంటి రంగాలపై ప్రస్తుతం ఉన్న పన్ను రేట్లే కొనసాగుతాయి.

సంస్కరణల వెనుక కారణం ఇదే

ప్రస్తుతం జీఎస్టీ ద్వారా వస్తున్న మొత్తం ఆదాయంలో 67 శాతం వాటా 18 శాతం శ్లాబు నుంచే వస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పన్ను రేట్లను తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని పెంచి, వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి నష్టం వాటిల్లదని, పెరిగే వినియోగంతో అది భర్తీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

"ఈ ప్రతిపాదన అమలైతే సామాన్యులు, మధ్యతరగతి, రైతులు, మహిళలకు నేరుగా ప్రయోజనం చేకూరుతుంది. అనేక నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయి" అని జీఎస్టీ నిపుణుడు, ఆర్థికవేత్త వేద్ జైన్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకునేందుకు సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో జీఎస్టీ మండలి సమావేశం కానుంది. రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉండే ఈ మండలి ఆమోదం తర్వాతే కొత్త పన్నుల విధానం అమల్లోకి రానుంది.

# వేణుగోపాల స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత

## కృష్ణాష్టమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మఖ్తల్ పట్టణంలోని చారిత్రక వేణుగోపాలస్వామి ఆలయంలో నూతన సంప్రదాయానికి మంత్రి వాకిటి శ్రీహరి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి అందుబాటులో లేకపోవడంతో ఆయన తరపున మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

అంతకుముందు పసుపుల వద్ద ఉన్న కృష్ణానది నుంచి జల్ది బిందె తీసుకువచ్చే కార్యక్రమంలో మంత్రి సతీమణి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వాకిటి లలిత మాట్లాడుతూ.. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయానికి ఎంతో చారిత్రాత్మక ప్రశస్థి ఉందని, స్వామివారిని కొలిచిన వారికి వెంటనే సమస్యలు తొలగి అనుకున్నవన్నీ పూర్తవుతాయని నమ్మకం ఉందని తెలిపారు. ఆలయ పునర్ వైభవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, ఏ రవికుమార్, డాక్టర్ శ్రీరామ్, తిరుపతి నర్సింలు, కావలి శ్రీహరి, కట్టా వెంకటేష్, కావలి ఆంజనేయులు, నాగరాజ్, బోయ వెంకటేష్, గుంతలి రవి, కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# అలుగు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు. మంత్రి వాకిటి శ్రీహరి

## ప్రాంతాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని అలుగు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అలుగు వరద సమస్య ప్రాంతాలైన గోలపల్లి, రుద్రసముద్రం, కర్ని, ముస్లాయిపల్లి చెరువు అలుగు లను కాంగ్రెస్ నాయకులు ఎ.రవి కుమార్, నూరుద్దీన్, సాధిక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు గోలపల్లి, రుద్రసముద్రం, కర్ని, ముస్లాయిపల్లి చెరువు అలుగు ప్రాంతాలను పరిశీలించి మంత్రి కి వివరించామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో అలుగు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాబోయే రోజుల్లో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హామీ ఇచ్చినట్లు తెలిపారు. చాలా ఏళ్ళ నుంచి ఆయా గ్రామాల మీదుగా రాకపోకలు సాగించే ప్రజలు ... వర్షాకాలంలో అలుగు పారిన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి అతి త్వరలో శాశ్వత పరిష్కారం చూపెడతామని మంత్రి హామీ ఇచ్చినట్లు చెప్పారు.


# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నాగారం పరిధిలో జరిగిన శ్రీకృష్ణుని శోభ యాత్రలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు..





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం ఆగస్టు, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:– ఈరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నాగారం పరిధిలో జరిగిన శ్రీకృష్ణుని శోభ యాత్రలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ బిక్షపతి , సర్నిటీ స్కూల్ ప్రిన్సిపల్ నోముల వసంత జంగారెడ్డి , అంబాటి బాల గోకులం కమిటీ సభ్యులు , నాగారం జేఏసీ ప్రెసిడెంట్ జయ కుమార్ రవీందర్ రెడ్డి , సుబ్బారావు ,స్కూల్ టీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది...

# కీర్తి శేషులు హంబడ్ వినోద్ లాల్ చౌదరి జ్ఞాపకార్థం 2 లక్షల 50వేల రూపాయలతో 2.2 కిలోల వెండి దీపంతల కీసరగుట్ట దేవస్థానం కు విరాళం






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర ఆగస్టు, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:– 2 లక్షల 50వేల రూపాయలతో 2.2 కిలోల వెండి దీపంతల కీసరగుట్ట దేవస్థానం కు విరాళం కీసర గ్రామ ప్రముఖ వ్యాపారవేత్త హంబడ్ మోహన్ లాల్ చౌదరి కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి సుమారు 2లక్షల 50వేల రూపాయలతో 2.2కిలోల వెండి దీపంతాలు కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర దేవాలయానికి ఇచ్చారు. హంబడ్ మోహన్ లాల్ చౌదరి పెద్ద కుమారుడు కీర్తి శేషులు హంబడ్ వినోద్ లాల్ చౌదరి జ్ఞాపకార్థం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మెన్ తటాకం నారాయణ శర్మ మోహన్ లాల్ చౌదరి కుటుంబానికి వేద పండితులతో ఆశీర్వచన సన్మానం చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తుడుం శ్రీనివాస్,

నల్ల మధుసూదన్ రెడ్డి హంబడ్ బాబు లాల్ చౌదరి, హంబడ్ సూగిదేవి, హంబడ్ చందు చౌదరి తదితరులు పాల్గొన్నారు....

# పునాదుల్లో నీటి తోడివేత

తుళ్లూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని అమరావతిలో ఐకానిక్ టవర్ల పునాదుల్లో చేరిన నీటిని తోడివేసే ప్రక్రియ కొనసాగుతోంది. రెండ్రోజులుగా నాలుగు ఇంజిన్లతో నీటిని తోడివేస్తున్నారు. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ సెక్రటేరియట్, హెచ్ఓడి కార్యాలయాల నిర్మాణ టెండర్లను ఎన్‌సిసి సంస్థ దక్కించుకుంది. సచివాలయంలోని జిఎడి టవర్‌ను ఈ సంస్థే నిర్మించనుంది. ఇంటిగ్రేటెడ్ సచివాలయంలోని 1, 2 హెచ్ఓడి టవర్ల నిర్మాణ పనులను షాపూర్ జీ పల్లోంజి సంస్థకు కేటాయించారు. రూ.1487.11 కోట్లతో ఈ టవర్ల నిర్మాణ పనులు చేపట్టనుంది. భారీ వర్షాలకు 1, 2 హెచ్ఓడి టవర్ల నిర్మాణ పునాదుల్లోకే నీరు పెద్దఎత్తున చేరింది. ఎన్‌సిసి సంస్థకు కేటాయించిన నిర్మాణ ప్రదేశంలోకి నీరు ప్రవేశించకుండా చుట్టూ మట్టిని అడ్డుగా ఉంచగా, షాపూర్‌జీ పల్లోంజి నిర్మాణ సంస్థ ఆ విధమైన చర్యలు తీసుకోలేదని, ఆ కారణంగానే నీరు చేరిందనే వాదనలున్నాయి

# రజనీకాంత్ కు అభినందనలు సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

సూపర్ స్టార్ రజనీకాంత్ కు అభినందనలు చెబుతూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. '50 ఏళ్ల అద్భుత సినీ కెరీర్ పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు. తన ఐకానిక్ నటనతో రజనీకాంత్ లక్షలాది మందిని అలరించారు. సామాజిక అవగాహన పెంచేలా చిత్రాలను తీశారు. రజనీకాంత్ రచనలు సామాజిక సమస్యలను ప్రతిబింబించాయి.' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# ఢిల్లీ ప్రజలకు సీఎం రేఖా గుప్తా శుభవార్త.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

సెప్టెంబర్ 17న "అటల్ క్యాంటీన్" ప్రారంభిస్తున్నట్టు ప్రకటన. ప్రజలకు రూ. 5కే ఆహారం అందించనున్న ఢిల్లీ ప్రభుత్వం.

# మార్వాడీలకు మద్దతు తెలిపిన బండి సంజయ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

గుజరాతీ మార్వాడీలు బీజేపీ పార్టీకి అనుకూలంగా ఉంటారు కాబట్టే వారిని వ్యతిరేకిస్తున్నారు గుజరాతీలు తెలంగాణ సంపద దోచుకోవడానికి రావట్లేదు తెలంగాణలో మార్వాడీలు వ్యాపారంచేసుకుంటే తప్పేంటి మీరు మార్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే, మేం రోహింగ్యాలుగో బ్యాక్ ఆందోళనలు చేస్తాం బండి సంజయ్

# ధర్మవరంలో ఉగ్రవాదుల కదలికలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

హెూటల్లో వంట మనిషి గా పనిచేస్తున్న నూర్ ను అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు కోట ఏరియాలో నివాసం ఉంటున్న నూర్.. నూర్ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎన్ఐఏ.. 16 సిమ్ కార్డులు స్వాధీనం నూర్ అనే వ్యక్తికి ఇస్లామిక్ గ్రూపులతో సంబంధాలు.. డీఎస్పీ నరసింగప్ప పాకిస్థాన్ వాట్సాప్ గ్రూపుల్లో ఇతను సభ్యుడు ఉన్నాడని సమాచారం నూర్ ఏయే ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్న విషయం విచారణ చేస్తున్నాం ఉగ్రవాదులతో సంబంధం ఉన్న నూర్ ను అరెస్ట్ చేశాం..

# నిర్వాసితులను గాలికొదిలేసిన ప్రభుత్వాలు

ఏలూరు అర్బన్ : పోలవరం నిర్వాసితుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని రాజ్యసభ సభ్యులు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. శనివారం ఏలూరు జిల్లాలోని పోలవరం నిర్వాసిత గ్రామాల్లో పర్యటించేందుకు ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన అక్కడి నుంచి ఏలూరు సత్రంపాడులో సిపిఎం సీనియర్ నేతలు, కీర్తిశేషులు అన్నే వెంకటేశ్వరరావు, అనసూయమ్మ కుమార్తె కల్పన నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, కార్యదర్శివర్గ సభ్యులు పి.రామకృష్ణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బ్రిట్టాస్ మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల లక్షా ఆరు వేల కుటుంబాలు నిర్వాసితులుగా మారాయని, వారికి భరోసా కల్పించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆసక్తి చూపడం లేదని అన్నారు. నిర్వాసితుల్లో 80 శాతం గిరిజనులు ఇంకా పునరావాస ఫలితాలు పొందలేదని, అందుకే నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి, అక్కడ ప్రజలతో స్వయంగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకుని, పార్లమెంట్లో వారి పక్షాన తమ గొంతు వినిపిస్తామని చెప్పారు.

# నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టులో వ్యక్తి గల్లంతు



**నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 16**

చేపల వేటకు వెళ్లి చిక్కుకున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన తిప్ప గంగాధర్ నీటి ఉధృతికి కొట్టుకుపోయిన గంగాధర్ గాలింపు చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్ టీమ్...

# అల్లూరి సీతారామరాజు జిల్లాలో గర్భిణీ స్త్రీలకు ఎన్ని కష్టాలో!



**అల్లూరి సీతారామరాజు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్16**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గర్భిణీ స్త్రీల కష్టాలు తీరడం లేదు డోలి మోతలు ఆగడం లేదు ఎన్ని ప్రభుత్వాలు మారినా పాలకులు ఎవరైనా సరే గిరిజనుల కష్టాలు మాత్రం పట్టించుకోవడం లేదు గిరిజనుల పరిస్థితి అత్యంత దయానియంగా మారింది, కనీసం రోడ్డు సౌకర్యం లేక వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అధికారంలో లేనప్పుడు ఇచ్చిన వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను పాలకులు నెరవేర్చడం లేదు,కొత్త పీఎంలు వచ్చినా.. నయా సీఎం లు పీఠాలు ఎక్కినా.. గిరిజనుల బ్రతుకులు మారడం లేదు దుర్భరమైన స్థితిలో బతుకులు వెళ్లదీస్తున్నారు. చివరకు అనారోగ్యం చేసి ఆస్పత్రికి వెళ్లాలన్నా.. ప్రసవం కోసం పెద్దాస్పత్రిలో చేరాలన్నా.. ఇంకా వాళ్లు డోలీని ఆశ్రయించాల్సిన పరిస్థితి.. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో గర్భిణిల డోలీమోత తప్పలేదు.. అల్లూరి సీతా రామరాజు మండలంలోని మారుమూల గ్రామాలకు చెందిన గిరిజనులు రహదారి సౌకర్యం లేక నిండు గర్భిణిలను ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే వాగులు వంకలు దాటాలి ప్రాణాల ను సైతం ఫణంగా పెట్టాలి.. కొన్ని సందర్భాల్లో గర్భిణీ స్త్రీలు సమయానికి ఆస్పత్రికి చేరుకోక ప్రాణాలు కూడా కోల్పోయారు. తాజాగా ఓ గర్భిణీ స్త్రీ పడిన కష్టాలు వర్ణాతీతం చింతలపాలెం గ్రామానికి చెందిన కొర్రా జానకి నిండు గర్భిణీ.. ఆమెకు పురిటి నొప్పులు అధికమయ్యాయి. అయితే, గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవ డంతో వాహనం వచ్చే పరిస్థితి లేదు. దీంతో, కుటుంబ సభ్యులు ఆమెను డోలీలో ఆస్పత్రికి తరలిం చేందుకు సిద్ధమయ్యారు. చింతలపాలెం నుంచి సుమారు కిలోమీటరు మేర డోలీపై తీసుకువచ్చారు. బూసిపుట్టు సమీపంలోకి వచ్చేసరికి పూర్తిగా దారిలేకపోవడం, వర్షాలకు కొండవాలును ఆనుకుని వరద నీరు ప్రవహించడం తో సుమారు కిలోమీటరు మేర నిండు గర్భిణిని నడిపించాల్సి వచ్చింది. అక్కడ నుంచి కొండిభకోట వరకు నాలుగు కిలోమీటర్లు డోలీలో మోసుకువచ్చి ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డను అతి కష్టం మీద దాటించారు. అక్కడ నుంచి కొంతదూరం మోసుకు వచ్చి రేగుళ్లపాలెం మెయిన్‌రోడ్డు నుంచి ఫీడర్ అంబులెన్స్ ద్వారా ఆమెను ఆస్పత్రికి తరలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పలు మండలాలలో ని గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్నామని, ఇప్పటి కైనా పలు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కరువు, హింసల బారిన పది లక్షల మంది మహిళలు !

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గాజా : ఇజ్రాయిల్ నెలల తరబడి గాజాలో సాగిస్తున్న సుదీర్ఘ యుద్ధం, ఆంక్షలు కారణంగా దాదాపు 10లక్షల మంది మహిళలు, బాలికలు మూకుమ్మడి కరువు పరిస్థితులను, హింసను, హక్కుల ఉల్లంఘనలను ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) శనివారం హెచ్చరించింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇజ్రాయిల్ ఆర్మీ అత్యంత ప్రమాదకరమైన వ్యూహాలను అనుసరిస్తోంది. ఆహారం, నీరు కోసం బయటకు వెళ్ళడమంటే తిరిగి ఇంటికి వస్తామో రామోననే భయం అందరిలోనూ నెలకొందని ఆ పోస్టు పేర్కొంది. గాజా సరిహద్దుల వద్ద వేలాది ట్రక్కులు నిలిచిపోయినా ఇజ్రాయిల్ అన్ని దారులను మూసివేసి, అరకొరగా మానవతా సాయాన్ని లోపలకు అనుమతిస్తోంది. ఫలితంగా గాజాలోని 24లక్షల మంది ప్రజల్లో మూడో వంతు మంది ప్రజలు అనేక రోజుల పాటు ఆహారం లేకుండా కాలం గడుపుతున్నారని ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) హెచ్చరించింది. 2023 అక్టోబరులో దాడులు మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు గాజాలో 61,900మందిని ఇజ్రాయిల్ పొట్టనబెట్టుకుంది. ఆహారం కోసం వెళ్ళి అశువులు బాసిన వారి సంఖ్య మే నుండి ఆగస్టు 13 నాటికి 1760కి చేరిందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం వెల్లడించింది. ఇదిలా వుండగా, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చల కోసం పాలస్తీనా ప్రధాని మహ్మద్ ముస్తఫా ఆదివారం ఈజిప్ట్‌లో పర్యటించనున్నారు.

# కృష్ణుడు ఎక్కడ ఉంటే, అక్కడే విజయం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**



లోక కల్యాణం కోసం శ్రీహరి 21 అవతారాలను ధరించాడు. అందులో పరిపూర్ణమైన అవతారం ఒకే ఒక్క శ్రీకృష్ణావతారం. "కృష్ణస్తు భగవాన్ స్వయం".... అని శ్రీమద్భాగవతం 1.3.28లో శ్రీకృష్ణుడే భగవంతుడు అని చెబుతుంది. ఆ భగవంతుడి లీలా విశేషాలను మళ్లీ మళ్లీ తలచుకుని... ఆ ఆనంద మకరందాన్ని తనివితీరా జుర్రుకోవడమే మన వంతు. అదే కృష్ణాష్టమి పర్వదినం. ఈ భువిపై శ్రీకృష్ణ భగవానుడి కారణ జన్మను ఎన్ని సార్లు కథలు కథలుగా చెప్పుకున్నా.. విన్నా భక్తుడి హృదయం పరవశిస్తూనే ఉంటుంది. మన జీవితాలను, సమస్త కర్మలను దేవదేవుడు అయిన శ్రీకృష్ణ పరమాత్మకు పునరంకితం చేయమని కృష్ణాష్టమి పర్వదినం మనకు గుర్తుచేస్తుంది.

"నన్ను నమ్ము.. నా మార్గాన్ని అనుసరించి ధన్యుడివికా.. నువ్వు నాకు ఇష్టమైనవాడివి. నీకు నేను మాట ఇస్తున్నాను. నువ్వు నన్నే చేరుకుంటావు! " (గాడ్ టాక్స్ విత్ అర్జున: ద భగవద్ గీత XVIII:65). అని జగద్గురువు అయిన శ్రీకృష్ణుడు తన భక్తుడైన అర్జునుడికి చెబుతున్నట్టుగా మనందరికీ తెలియజేశాడు.

జన్మాష్టమి... నిజమైన గొప్పదనం ఏంటంటే శ్రీ మహావిష్ణువు గొప్ప అవతారం. శ్రీకృష్ణ భగవానుడి జీవితం ప్రాముఖ్యత, ప్రతి మనిషీ తన జీవితాన్ని, కర్మఫలాలను దేవుడికి మాత్రమే అంకితం చేయవలసిన అవసరాన్ని మనందరికీ చెబుతుంది.

"ఎక్కడ కృష్ణభగవానుడు ఉంటే, అక్కడ విజయం ఉంటుంది!" భారతదేశంలో శతాబ్దాల తరబడి, ఒక తరం నుంచి ఇంకో తరానికి వారసత్వంగా వస్తున్న ఈ అమర వాక్కులు, నిరంతరం మన మార్గంలో వచ్చే సవాళ్లను, పరీక్షలను ఎదుర్కొంటున్నా, మన మనస్సులను ఎల్లప్పుడూ భగవంతునిపైనే కేంద్రీకరించేలా మనకు ప్రేరణనిస్తాయి.

ప్రపంచ ప్రఖ్యాతమైన ఆధ్యాత్మిక గ్రంథం, ఒక యోగి ఆత్మకథ రచయిత శ్రీ శ్రీ పరమహంస యోగానంద, భగవద్గీతపై 'గాడ్ టాక్స్ విత్ అర్జున' అనే రెండు సంపుటాల గ్రంథాన్ని రచించారు. ఈ లోతైన ఆధ్యాత్మిక పుస్తక పరిచయంలో యోగానంద గారు... "భగవంతుని కోసం జరిగే అన్వేషణలో భక్తుడు, సాధకుడు ఎక్కడ ఉన్నప్పటికీ, వారి ప్రయాణంలో ఆ భాగంపై భగవద్గీత తన కాంతిని ప్రసరింపచేస్తుంది."

యోగానంద గారు చెప్పిన గీత వ్యాఖ్యానంలో భగవంతుడి అంతర్గత సందేశాన్ని మరింత విశదీకరిస్తూ : కురుక్షేత్ర యుద్ధం.... యుద్ధానికి ముందు అర్జునుడి నైరాశ్యం ..... ఇందులో నిజమైన అంతరార్థం ఏమంటే, ప్రతి మనిషీ తన కోరికలను, అలవాట్లను వదలుకోవడానికి చూపే అయిష్టతను , అంతిమంగా ఆత్మ విముక్తి కోసం జరిగే ధర్మయుద్ధంలో ముందుగా ఈ అయిష్టతను జయించాలి.

భగవానుడైన శ్రీ కృష్ణుడ్ని మహాయోధుడైన అర్జునుడు వేడుకుంటున్నాడు.. "నా ఆంతరంగిక స్వభావాన్ని... బలహీనమైన జాలి ఆవరించడం వల్ల, నా మనస్సు కర్తవ్యం గురించి అయోమయంలో పడింది. నేను అనుసరించవలసిన అత్యుత్తమ మార్గమేదో నాకు తెలియజేయమని వేడుకుంటున్నాను. నేను నీ శిష్యుడ్ని. నీ శరణాగతిలో ఉన్న నాకు ఉపదేశించు." (గాడ్ టాక్స్ విత్ అర్జున: ద భగవద్ గీత II:7).

ఇందుకు సమాధానంగా శ్రీకృష్ణ భగవానుడు దివ్య, భవ్య, నవ్య మార్గాన్ని తెలియజేస్తాడు. అదే భగవద్గీత. శ్రీకృష్ణ భగవానుడు బోధించిన ప్రతి పదం మానవాళి ఎదుర్కొంటున్న అన్ని సవాళ్లను, కష్టాలను ఎలా ఎదుర్కోవాలో తెలియజేస్తుంది. భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు ఎన్నో విశేషాలను, అతి సూక్ష్మమైన యోగ రహస్యాలను అలతి అలతి పదాలలో తేలికగా అర్థం అయ్యేలా అర్జునుడికి దృఢంగా నొక్కి చెబుతాడు. "శరీరాన్ని నియంత్రించే తపస్సు చేసే వారికంటే, జ్ఞానమార్గాన్ని అనుసరించే వారి కంటే, కర్మమార్గానువర్తుల కంటే, యోగి ఉత్తముడు. అందుకే అర్జునా, నీవు యోగివిగా మారు !" (గాడ్ టాల్క్స్ విత్ అర్జున: ద భగవద్ గీత VI:46).

మానవాళికి అత్యున్నత ఆధ్యాత్మిక విజ్ఞానమైన 'క్రియాయోగం' గురించి శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో రెండుసార్లు ప్రస్తావించాడు. క్రియాయోగం పరమహంస యోగానంద గారి బోధనల సారభూతము. పరమహంస యోగానందులు తమ గురువు, స్వామి శ్రీయుక్తేశ్వర్ గిరి వద్ద శిక్షణ పొందారు. శ్రీ స్వామి శ్రీయుక్తేశ్వర్ గిరి యోగావతార్ లాహిరీ మహాశయుల శిష్యులు, శ్రీ లాహిరీ మహాశయులు శ్రీ మహావతార్ బాబాజీ శిష్యులు. పరమహంస యోగానందగారిచే స్థాపించబడిన యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా ఈ మహాగురువుల బోధనలను ప్రచారం చేస్తుంది. వై.ఎస్.ఎస్ యొక్క 'జీవించడం ఎలా' బోధనలు ఈ బృహత్కార్యంలో ఒక ముఖ్యమైన భాగం.

'క్రియాయోగం' అనే శాస్త్రీయ మార్గాన్ని అనుసరించడం ద్వారా, ఏ కాలానికి, జాతీయతకు, నేపథ్యానికి చెందిన సత్యాన్వేషకులైనా ఆధ్యాత్మిక విముక్తి కోసం కృషి చేసి, అంతిమంగా దేవునితో ఐక్యత పొందవచ్చు. అందువల్ల, భగవంతునితో ఏకత్వం కోసం మనం పరితపించాలని, మన జీవిత ప్రయాణాన్ని ఆ లక్ష్యం వైపు నడిపించాలని మనకు దృఢంగా గుర్తు చెయ్యడమే జన్మాష్టమి యొక్క నిజమైన ప్రాముఖ్యత.

# గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు





**హనుమకొండ జిల్లా ఆగస్టు 14 న్యూస్**

వరంగల్ జిల్లా హనుమకొండ గుండ్ల సింగారం లో తీజ్ ఉత్సవాలు మూడవ రోజున అమ్మాయిలు గ్రామ ప్రజలు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఆటపాటలతో బంజారా ప్రతి ఏటా సాంప్రదాయ పద్ధతిగా జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ గ్రేటర్ వరంగల్ లోని బాలాజీ బంజారా కాలనీ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను సెకండ్ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మరియు మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన సింగ్ లాల్ , శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవాల జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్, ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్, నునావత్ జవహర్ లాల్, మూడవత్ రామచంద్రు నాయక్, గుగులోతు హనుమంతు, భూక్య మోహన్ నాయక్ ,మాలోతు పులి రాజు, గుగులోతు శ్రీనివాస్, అజ్మేర వెంకటేష్, శ్రీను ,ఈశ్వర్ ,భూక్య మురళి ,బోడ రాజేందర్, ధర్మానాయక్ ,వెంకయ్య నాయక్, ఈశ్వర్ సింగ్ ,చోక్లా నాయక్ ,లాలూ నాయక్ ,కిషన్ ,మంజీ నాయక్, శంకర్, శ్రీనివాస్ ,వెంకన్న , బానోత్ హరిలాల్ ,రాందాస్ ,పాన్య నాయక్, రమేష్ నాయక్ ,రాజు నాయక్, దేవ్ సింగ్ నాయక్, బాలు నాయక్, రవినాథ్, జాట్ మాల్ నాయక్, పతాన్ నాయక్ ,తారాచంద్, హరి సింగ్ నాయక్ ,శివాని, స్వాతిక , సబిత ,సంగీత ,సరిత ,వసంత, మహేశ్వరి, మనస్విని ,ప్రశాంతి, తరుణి ,వైష్ణవి ,హారిక, బిందు ప్రియా ,కావ్య ,అలేఖ్య, దీప్తి ,శార్వాణి ,సాయి ప్రియ, మేఘన, వెన్నెల ,అనూష, మొదలైన వారు పాల్గొనడం జరిగింది

కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులందరూ నిర్ణయించడం జరిగింది. కావున రోజు సాయంత్రం 6 గంటల నుండి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని కోరడం జరిగింది

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకులఅశోక్ సీతక్క ఆదేశాల మేరకు

గోవిందరావుపేట మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 16 గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన కొంగర సదయ్య నిన్న అనారోగ్య కారణంగా మరణించగా ఈ రోజు వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు మార్కెట్ కమిటీ



చైర్మన్ రేగ కల్యాణి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ పి ఏ సి ఎస్, చైర్మన్ ఎల్లారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ , ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నాగమణి ,జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకృష్ణుడు వెలిసిన ప్రసిద్ధ క్షేత్రాలు ఇవే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

శ్రీకృష్ణుడు మథుర, ద్వారక, బృందావనం, ఉడుపి, పూరీ, గురువాయూరు వంటి ప్రసిద్ధ క్షేత్రాలలో వెలిశాడు. వారణాసిలో బిందుమాధవుడు, ప్రయాగలో వేణుమాధవుడు, పిఠాపురంలో కుంతీమాధవుడు, రామేశ్వరంలో సేతుమాధవుడు, తిరువనంతపురంలో సుందర మాధవుడిగా దర్శనమిస్తాడు. శ్రీకృష్ణుడు దుష్ట శిక్షకుడు, శిష్ట రక్షకుడు, రాజనీతి నిపుణుడు, తత్త్వవేత్త, విజయ రథసారథి, గీతా బోధకుడు, సన్మార్గదర్శి, గ్రహ దోష నివారకుడు, భక్త వరదుడు, ఆపన్న శరణ్యుడు, జగద్గురువుగా కీర్తించబడ్డాడు.


# శ్రీకృష్ణ జన్మాష్టమి సుదర్శన్ పట్నాయక్ సైకత శిల్పం అద్భుతం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఒడిశా పూరీ తీరంలో ప్రముఖ సాండ్ ఆర్టిస్ట్ సుదర్శన్ పట్నాయక్ సైకత శిల్పం గీశారు. 'హ్యాపీ జన్మాష్టమి' విషెస్ చెబుతూ చిన్ని కృష్ణయ్య శిల్పం నిర్మించారు. తలపై నెమలి పింఛంతో కన్నయ్య చిత్రం అద్భుతంగా ఉంది. ఈ సాండ్ ఆర్ట్ ను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో జనం వస్తున్నారు. దేశ వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రధాన ఆలయాల్లో భక్తుల సందడి కనిపిస్తుంది.


# త్వరలోనే 2,511 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. 1,711 జూనియర్ లైన్మెన్, 800 ఏ ఈ ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. జెన్కో ట్రాన్స్కో వివిధ కేడర్లలో 7,142 పోస్టులు ఖాళీగా ఉండగా ఒకేసారి కాకుండా ఏటా క్రమం తప్పకుండా భర్తీ చేస్తే సంస్థలపై ఆర్థిక భారం పడదని అధికారులు సీఎం కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా 2,511 ఉద్యోగాలు భర్తీ చేయాలని నిర్ణయించగా, త్వరలోనే నోటిఫికేషన్ రానుంది.

# నూర్ మహమ్మద్ పై ఉపా యాక్ట్ తో పాటు దేశద్రోహం కేసు నమోదు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

దాదాపు 29 సంస్థల గ్రూపుల్లో నూర్ మహమ్మద్ కీలక సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు. యువతను ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు పోలీసుల గుర్తింపు.

# అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి, జిల్లా (ఇన్చార్జి )కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



TELANGANA DEVELOPMENT PLANNING SOCIETY
PLANNING DEPARTMENT, GOVERNMENT OF TELANGANA
TGDPS

Telangana Development Planning Society

Today's Rainfall(mm) from 14/08/2025 08:30Hrs to 14/08/2025 22:00Hrs in Mahabubabad district

| S.No | District | Mandal | Location | Rainfall(mm) |
|---|---|---|---|---|
| 1 | Mahabubabad | Kothaguda | Kothaguda | 128.5 |
| 2 | Mahabubabad | Peddavangara | Waddekothapalle | 78.3 |
| 3 | Mahabubabad | Gudur | Bhupathipet | 72.5 |
| 4 | Mahabubabad | Maripeda | Maripeda | 51.3 |
| 5 | Mahabubabad | Dornakal | Perumandla Sankeesa | 48.8 |
| 6 | Mahabubabad | Seerole | Upparagudem | 42.0 |
| 7 | Mahabubabad | Dornakal | Dornakal | 41.8 |
| 8 | Mahabubabad | Gangaram | Gangaram | 36.0 |
| 9 | Mahabubabad | Garla | Garla | 33.5 |
| 10 | Mahabubabad | Kesamudram | Kesamudram | 31.0 |
| 11 | Mahabubabad | Narsimhulapet | Peddanagaram | 29.0 |
| 12 | Mahabubabad | Thorrur | Thorrur | 28.8 |
| 13 | Mahabubabad | Mahabubabad | Malyala (ARS) | 27.3 |
| 14 | Mahabubabad | Mahabubabad | Mahabubabad | 26.8 |
| 15 | Mahabubabad | Nellikudur | Munigalaveedu | 25.8 |
| 16 | Mahabubabad | Nellikudur | Nellikudur | 24.8 |
| 17 | Mahabubabad | Danthalapalle | Danthalapalle | 24.5 |
| 18 | Mahabubabad | Kuravi | Ayyagaripalle | 23.8 |
| 19 | Mahabubabad | Inugurthy | Inugurthy | 22.3 |
| 20 | Mahabubabad | Bayyaram | Bayyaram | 13.3 |
| 21 | Mahabubabad | Chinnagudur | Chinnagudur | 11.5 |

Extremely Heavy | Very Heavy | Heavy | Moderate | Light | Very Light

**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 16**

గురువారం రాత్రి జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ, పోలీస్, సంబంధిత సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, వాతావరణ శాఖ సూచనల ప్రకారం ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు, జిల్లాలో ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, సిద్ధంగా ఉన్నాయని, అవసరం ఉన్నచోట వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు, భారీ వర్షాలు వరదల కారణంగా ఎలాంటి ఇబ్బందులు కలిగిన సామాన్య ప్రజలు కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు, ఈ టెలి కాన్ఫరెన్స్లో అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మీద కూర్చొని భోజనం చేసిన ఎస్ఐ



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 16**

మహబూబాబాద్ రాత్రి కురిషిన భారి వర్షానికి గంగారం మండల కేంద్ర సమీపన కొత్తగూడ వెళ్ళు రహదారి పై వర్షపు నీటితో పెద్దఎత్తున గుంతలుపడడంతో, సమాచారం అందుకొని ఆ గుంతలని లేకుండా సరిచేసి అనంతరం తమతో పనిలో సహాయం చేసిన మిత్రులతో కలిసి రోడ్డుమీద భోజనంచేస్తూ అలా తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్న గంగారం ఎస్సై రవికుమార్...

# పల్సర్ బైక్ కొనివ్వలేదని కన్నతండ్రి పైనే కొడుకు హత్యాయత్నం




**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 16**

ఖమ్మం జిల్లా మంగళిగూడెంలో పల్సర్ బైక్ కొనివ్వలేదన్న కోపంతో కన్న కొడుకే తండ్రిపై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ దాడిలో నాగయ్య తల, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకృష్ణాష్టమి 2025 చిన్ని కృష్ణుడు జన్మ వృత్తాంతం ఇదే శ్రీ విష్ణువు ఎన్నో అవతారమో తెలుసా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 16**

కృష్ణాష్టమి2025 శ్రావణమాసం కొనసాగుతుంది. సగం పైన అయిపోయింది... శ్రావణమాసం కృష్ణపక్షంలో అత్యంత ప్రాముఖ్యత రోజు ఉందని పురాణా ద్వారా చెబుతున్నాయి.

ఎనిమిదో నెల.. ఎనిమిదో రోజు సాక్షాత్తు విష్ణుమూర్తి ఎనిమిదవ అవతారంగా.. శ్రీకృష్ణ భగవానుడికి జన్మించిన రోజు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఆగస్టు 16 న జరుపుకుంటున్నాం. శ్రీకృష్ణాజన్మాష్టమి గురించి .. ఆయన పుట్టుక ఆవస్యకత.. ఎలా పుట్టాడు.. విష్ణుమూర్తే కృష్ణావతారంగా భూమ్మీదకు ఎందుకు రావలసి వచ్చిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఎనిమిదో నెల (శ్రావణ మాసం) ఎనిమిదో (అష్టమి) రోజు విష్ణుమూర్తే స్వయంగా కన్నయ్యగా పుట్టాడు. గోకులంలో గోపాలుడిగా అల్లరి చేసి మురిపించాడు. వెన్నతో పాటు. గోపికల మనసునూ దొంగిలించాడు.

రాధా కృష్ణుడిగా అసలు సిసలు ప్రేమ ఎలా ఉంటుందో నిరూపించాడు.

మనిషి ధర్మంగా ఎలా జీవించాలో... గీతలో జ్ఞానోదయం కలిగించాడు. ఇన్ని లీలలు ఒక్కడిలో ఉన్నాయి. కాబట్టే..ఒక అష్టమి ఆయన పేరు పెట్టుకుంది. అందుకే నల్లనయ్యను 'యూనివర్సల్ ఫ్రెండ్' అని కూడా అంటారు. అందుకే, ఈ బేబీ కృష్ణుడికి యుగయుగాలుగా పుట్టిన రోజు పండుగ జరుపుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు 16న జరుపుకుంటున్నాము.

ఇంట్లో తమ పిల్లల్ని ముస్తాబు చేసి.. వాళ్లలో బాలకృష్ణుడిని చూసుకుంటున్నారు. ముగ్గులు వేసి.. వెన్న తినిపించి ఆ అల్లరికి స్వాగతం చెప్తారు.కృష్ణుడు కారణజన్ముడు. పాపాలతో పండిపో యిన కంసుడ్ని చంపడానికి శ్రీమహావి ష్ణువే కృష్ణుడిగా జన్మించాడు. పూర్వం మధుర సామ్రాజ్యానికి ఉగ్రసేన అనే రాజు ఉండేవాడు. అతని కొడుకే కంసుడు ఆయనే మధురకు యువరాజు కంసుడు కరుణ, జాలి లేని కఠినాత్ము డు. అతని క్రూరత్వం చూసి మధురలో అంతా భయపడేవారు.

ఈ భూమ్మీద కంసుడు ప్రేమించే ఏకైక వ్యక్తి ఒకరున్నారు. ఆమె అతని చెల్లెలు దేవకి! ఆమె కంసుడిలా కాదు. భక్తి.. ప్రేమ లెక్కువ. కొన్నాళ్లకు వసుదేవుడికి, దేవకికి అంగరంగ వైభవంగా పెళ్లి చేశారు. స్వయంగా కంసుడే ఆ కొత్త జంటను అత్తగారింటికి తీసుకొని గుర్రపు బండిలో బయలు దేరుతాడు.

అయితే దారి మధ్యలో అకస్మాత్తుగా గాలిదుమారం లేస్తుంది. వెంటనే ఓ కంసా.. ఎందుకంత సంతోషంగా ఉన్నావు? నీ ప్రియమైన చెల్లెలు ఒక కొడుకుకి జన్మబోతోంది. ఆమె ఎనిమిదో కుమారుడే నిన్నునాశనం చేస్తాడు. జాగ్రత్త! అని ఆకాశవాణి వినిపిస్తుంది. అది వినగానే కంసుడి కోపం కట్టలు తెంచుకుంటుంది.

'నిన్నిప్పుడే చంపేస్తా ఇక నీ ఎనిమిదో కొడుకు ఎలా పుడతాడో చూస్తా" అని దేవకి మెడపై కత్తి పెడతాను. 'కంసా... నువ్వు ఏం. చేస్తున్నావో తెలుసా? పెళ్లి రోజే నీ చెల్లిని చంపడం న్యాయం కాదు. మాకు పుట్టిన ప్రతీ బిడ్డను నీకే అప్పగిస్తాను. నీకు మాటిస్తున్నా. నన్ను నమ్మి దేవకిని క్షమించు' అనడుగుతాడు వసుదేవుడు. దానికి సరేనంటాడు కంసుడు తర్వాత వసుదేవుడిని... . దేవకిని మధురకు తీసుకొచ్చి జైల్లో బంధిస్తా డు.




దేవకి కొడుకుకి జన్మనిచ్చిందని తెలియగానే... వెంటనే వెళ్లి దేవకి దగ్గర పిల్లాడిని నేలకు కొట్టి చంపేస్తాడు కంసుడు. అలాగే, విరుసుగా మరో ఐదుగుర్ని పుట్టగానే చంపేస్తాడు. ఏడో సారి గర్భం దాల్చినప్పుడు మాత్రం ఒక మెరుపు లాంటి అద్భుత శక్తి వచ్చి ఆ గర్భంలో ఉన్న శిశువుని తీసుకెళ్లి గోకులంలో ఉన్న వసుదేవుడి మరో భార్య రోహిణి గర్భంలో పడేస్తుంది. తర్వాత అతనే బలరాముడిగా పుడతాడు. అందుకే దేవకి ఏడో కొడుకు ప్రాణం లేకుండా పుడతాడు..

ఎనిమిదో పుత్రుడు

ఎనిమిదో నెల శ్రావణ మాసంలో ఎనిమిదో రోజు. ఆరోజు భయంకరమైన ఉరుములు మెరుపులతో మధురలో వర్షం కురుస్తుంది. అకస్మాత్తుగా ఆ జైలు గదిలో విష్ణుమూర్తి ప్రత్యక్షమవుతాడు 'మీ కోరిక నెరవేరుతుంది. నేను మీకుమారుడిగా పుడుతున్నాను. వాసుదేవా! ఈ పిల్లాడ్ని తీసుకొని గోకులంలో నందగోపాలుడి ఇంట్లో వదులు' అని మాయమవుతాడు. ఆరోజు అర్థరాత్రి దేవకి

నల్లనయ్య కృష్ణుడికి జన్మనిస్తుంది. పిల్లాడు పుట్టగానే కాపలా కాస్తున్న భటులంతా మూర్ఛపోతారు.

అప్పుడు వసుదేవుడు ఆ పిల్లాడ్ని గంపలో పెట్టు కుని యమున నదీ తీరానికి చేరుకుంటాడు. నది అతనికి దారినిస్తుంది. వసుదేవుడు నంద గోపాలుడి ఇంటికి వెళ్లేసరికి యశోద ఒక ఆడ పిల్లకు జన్మనిచ్చే ఉంటుంది. ఆమెకు మెలకు రాకముందే.. ఆడపిల్ల ప్లేస్ లో కన్నయ్యను వదిలి.. ఆ చిన్నారిని తీసుకుని తిరిగి జైలుకు వస్తాడు. భటులు మూర్ఛ నుంచి చేరుకుంటారు. పసిపిల్ల ఏడుపులు విని వెళ్లి కంసుడికి చెప్తారు. అతను వెళ్లి పసిపాపను చంపబోతుండగా.. 'ఒక ఆడపిల్ల నీలాంటి వీరుడిని ఎలా చం పగలదు?" అని అంటారు వసుదేవుడు. అయిన వాళ్ల మాట వినకుండా చంపుతుండగా, ఆమె చేతిలోంచి మెరుపులా జారి దుర్గామాతగా ప్రత్యక్షమవు తుంది.

'పసిపిల్లను చంపుతావా? అర్ధరాత్రే దేవకికి కొడుకు పుట్టాడు. గోకులంలో సురక్షితంగా ఉన్నాడు. సమయం వచ్చినప్పుడు నిన్ను వెతు క్కుంటూ వచ్చి నీ పాపాలన్నింటికి శిక్ష వేస్తాడు' అని దుర్గామాత మాయమవుతుంది. అప్పటి నుంచి కంసుడి గుండెలో భయం మొదలవుతుంది.


తర్వాత గోకులంలోని యశోద కుమారుడిగా కృష్ణుడి అల్లరిని... పురాణాల్లో చదివినా విన్నామనసు పులకించిపోతుంది. అంత సంతోషక రమైన బాల్యం దేవునికే సాధ్యం కదా! వెన్నదో చుకుంటాడు. గోపికల మనసు దోచుకుంటాడు. కంసుడు పంపే రాక్షసులతో అడుకుంటాడు. చివరకు కంసుడిని చంపేస్తాడు.

# నిందితుడికి రెండు ఉరిశిక్షలు, రూ.1.10 లక్షలు జరిమానా.. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం

## నిందితుడికి జైలు శిక్ష విధించిన పోక్సో కోర్టు ఇన్ఛార్జి జడ్జి రోజా రమణి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

2013లో నల్గొండకి చెందిన 12 ఏళ్ల బాలికపై హత్యాచారం చేసిన నిందితుడు నిందితుడు నల్గొండకు చెందిన మోహమ్మీ ముక్రం ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేసి.. మృతదేహాన్ని మురికి కాల్వలో పడేసిన నిందితుడు బాలిక కనిపించడం లేదని నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబసభ్యులు నిందితుడిపై పోక్సో, హత్య నేరం కేసు నమోదు చేసిన పోలీసులు పదేళ్లుగా నల్గొండ జిల్లా కోర్టులో నడుస్తున్న వాదనలు అయితే హత్య చేసినందుకు దోషి మహ్మద్ ముక్రంకు ఐపీసీ ప్రకారం ఉరిశిక్ష





రూ.50 వేల జరిమానా, అలాగే అత్యాచారం చేసినందుకు పోక్సో చట్టం ప్రకారం ఉరిశిక్ష, రూ.50 వేల జరిమానా, మరియు ఆధారాలు నాశనం చేసినందుకు ఐపీసీ చట్టం ప్రకారం ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించిన కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన బాలిక కుటుంబ సభ్యులు..

# అక్టోబర్ 1 నుంచి గూగుల్ పే, ఫోన్ పే, సేవలు బంద్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సంస్థ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది ఈ చెల్లింపులు వ్యవస్థను నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ధ్రువీకరిస్తూ వచ్చింది. కొత్త కొత్త సదుపాయాలను తీసుకువచ్చింది అయితే ఇందులో భాగంగా అందుబాటులోకి తెచ్చిన కనెక్ట్ రిక్వెస్ట్ ఫీచర్ ను మాత్రం త్వరలో నిలిపి వేయున్నారు. అక్టోబర్ 1 నుంచి ఈ సేవలో నిలిపివే యాలని పేమెంట్ యాప్స్ కు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సంస్థ సూచిస్తూ ఇటీవల సర్క్యులర్ జారీ చేసింది,బిల్లులు చెల్లించడం లేదా స్నేహితులు, బంధువులకు డబ్బు పంపడం ఏదైనా సరే అన్నింటికి వంటి యాప్‌లనే వాడుతున్నారు. కానీ, యూపీఐ పేమెంట్లలో మనీ రిక్వెస్ట్ ఫీచర్ అనేది ఇక కనిపించదు. ఈ ఫీచర్ కారణంగా సైబర్ మోసాలు ఎక్కువగా పెరిగిపోతున్న క్రమంలో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. వాస్తవానికి, ఫీచర్ పీర్-టు-పీర్ (P2P) కలెక్ట్ రిక్వెస్ట్' అక్టోబర్ 1, 2025 నుంచి యూపీఐ యాప్‌ల లో అందుబాటులో ఉండదు. సైబర్ మోసగాళ్ళు ఈ ఫీచర్‌ను పెద్ద ఎత్తున వాడుతున్నారని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ చెబు తోంది. అందుకే ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు ఫీచర్ తొలగిస్తున్నట్టు ప్రకటించింది. యూపీఐలో ఈ ఫీచర్ సాయంతో ఏ యూజర్ అయినా మరో యూపీఐ యూజర్‌కు మనీ రిక్వెస్ట్ పంపవచ్చు. ఇతర యూపీఐ యూజర్ ఆ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేసిన వెంటనే వారి యూపీఐ పిన్ ఎంటర్ చేయకుండానే డబ్బులు డెబిట్ అవుతా యి. యూపీఐ ప్రారంభంలో పేమెంట్లను మరింత సులభతరం చేసేందుకు ఈ ఫీచర్ తీసుకొచ్చారు. కానీ, కాలక్రమేణా ఇది స్కామర్ల కు




ఆయుధంగా మారింది. ఈ మోసాల కేసులు పెరిగి పోవడంతో నేషనల్ పేమెం ట్ కార్పొరేషన్ ఇప్పుడు ఈ ఫీచర్ యూపీఐ యాప్స్ నుంచి తొలగించాలని నిర్ణయించింది. ఇప్పుడు యూపీఐ యాప్ వాడే యూజర్లు ఇలాంటి మనీ రిక్వెస్ట్ పేమెంట్లు చేయ లేరు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ వారి ప్రకారం.. సైబర్ మోసగాళ్ళు ఈ ఫీచర్‌ను దుర్వినియోగం చేస్తున్నా రు. ఈ మోసగా ళ్ళు ఫేక్ ఐడెంటిటీ లేదా ఎమర్జెన్సీ అంటూ వినియోగదారుల నుంచి మనీ రిక్వెస్ట్ పంపుతున్నారు. అది నమ్మి యూపీఐ యూజర్లు ఆ రిక్వెస్ట్ అంగీకరిస్తే యూపీఐ పిన్ అవసరం లేకుండానే డబ్బులు బ్యాంకు అకౌంట్ నుంచి కట్ అయిపోతాయి. ఈ ఫీచర్ కోసం గతంలో రూ. 2వేలు లిమిట్ సెట్ చేసినా ఇప్పటికీ యూపీఐ చీటింగ్ కేసులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. అందుకే ఈ మనీ రిక్వెస్ట్ ఫీచర్ పూర్తిగా నిలిపి వేయాలని ఎన్‌పీసీఐ నిర్ణయించింది.

# స్పెషల్ బస్సులకు 'స్త్రీశక్తి' వర్తించదు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రమంతా స్త్రీశక్తి పథకం (ఉచిత బస్సు ప్రయాణం)ను ఎంతో ఆర్భాటంగా శుక్రవారం ప్రారంభించింది. అయితే, పక్క రాష్ట్రాలకు వెళ్లే బస్సులకు, దేవాలయాలకు వెళ్లే స్పెషల్ బస్సులకు స్త్రీశక్తి పథకం వర్తించదంటూ బస్సుపై పేపరు అంటించడంతో మహిళలు కంగుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలోని వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి సుమారు 30 డిపోల నుంచి వంద బస్సుల వరకు వివిధ ప్రాంతాల నుంచి ప్రతి శనివారం రాకపోకలు సాగిస్తాయి. రావులపాలెం డిపో నుంచి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే స్పెషల్ బస్సులకు స్త్రీ శక్తి పథకం వర్తించదని బస్సుపై పేపరు అంటించడంతో యాత్రికులు కంగుతిన్నారు. చేసేది ఏమీ లేక టికెటు కొనుగోలు చేసి ప్రయాణించారు.

# ధర్మముని జాడచో....!

## ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్

### జెండా కాంతి వెలిగించో..!
### నా దేశం - నా గర్వం..!
### అభివృద్ధి నా మొదటి లక్ష్యం..!



**హైదరాబాద్, ఆగస్టు 16:**

స్వతంత్ర భారతం ఎనభై ఏళ్ల మైలురాయిని చేరుకున్న ఈ చారిత్రక క్షణంలో, చుంచు కుమార్ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు

"స్వేచ్ఛ పుస్తక పేజీల్లో ఉండే పదం కాదుబీ అమరవీరుల రక్తంతో నాటిన పవిత్ర విత్తనం. దానికి నీళ్లు పోసి పెంచి, పండ్లు పంచి తినే సమాజం మనమే కావాలి. మార్పు ప్రభుత్వం వద్ద కాదుమనలో మొదలవ్వాలి." చుంచు కుమార్

ఆత్మపరిశీలనకు దారి చూపిన మాటలు:

ధర్మముని జాడచోపనివాడు, పుట్టిన నేలకే పరాయి వాడు.

"ఒక పల్లె చీకటిలో మిగిలిపోతే జెండా కాంతి వెలగదు."

ఈ రెండు పంక్తులు చెబుతున్నది ఒక్కటే

దేశం అంటే జెండా ఊపడం కాదుబీ దాని వెలుగులో ప్రతి మనిషి జీవితం వెలిగేలా చూడడం.

ఎక్కడ నిలిచాం?

బలం

ప్రజాస్వామ్యం, ఆహార భద్రత, అంతరిక్ష - సాంకేతిక రంగంలో అగ్రగామి విజయాలు.

యువశక్తి, డిజిటల్ సామర్థ్యం, వ్యాపారవేత్తల ఆవిష్కరణ.

అడ్డంకులు

విద్య, ఆరోగ్య అసమానతలు.

నైపుణ్యాల లోటు, నిరుద్యోగం.

గ్రామ - పట్టణ మౌలిక వసతుల అంతరం.

స్త్రీ శక్తి వినియోగం తక్కువ.

పర్యావరణ - నీటి సమస్యలు.

పాలనలో పారదర్శకత లోపం.

మార్గం - పౌరుడు, సంఘం, ప్రభుత్వం

పౌరుడు చేయగల పంచ సంకల్పాలు:

1. నిజాయితీగా చట్టపాలన చేయడం.
2. సమాచారం తెలుసుకుని ఓటు వేయడం.
3. వారానికి 1 గంట సేవా కార్యక్రమం.
4. ప్రతీ సంవత్సరం ఒక కొత్త నైపుణ్యం నేర్చుకోవడం.
5. స్థానిక ఉత్పత్తులను ఆదరించడం.

సంఘం చేయగల ప్రధాన చర్యలు:

పాఠశాల- సమాజ భాగస్వామ్యం.

ఆరోగ్య-శుభ్రత బృందాలు.

యువతకు శిక్షణ, స్థానిక ఉద్యోగ మేళాలు.

ప్రభుత్వ దిశ:

సేవల పారదర్శకత, సమయపాలన.

విద్య - ఆరోగ్య రంగాల్లో నాణ్యత.

త్వరిత న్యాయం, పర్యావరణ సంరక్షణ.

ఉదాహరణలు - మార్పు ఒక్కో అడుగుతో

పౌరుడు: చెత్త వేరుచేసి వేయడంప్రతీ ఇంటి ముందు శుభ్రత.

సంఘం: పాఠశాలలో నెలసరి పరీక్ష ఫలితాల సమీక్షవిద్యా నాణ్యత పెరుగుతుంది.ప్రభుత్వం: ఓపెన్ డేటా పోర్టల్ప్రతీ ప్రాజెక్టు పురోగతి ప్రజలకు తెలిసేలా.

"నా దేశం నా గర్వం ు నా దేశ అభివృద్ధి నా మొదటి లక్ష్యం. ఒక్క చిన్న అడుగు నాది- పెద్ద మార్పు దేశం ది. నా దేశంలో అందరం కలిస్తేపేద-ధనిక తేడాలు చెరిగి, సమానత్వం వికసించి, భారత్ ప్రపంచంలో ముందడుగులో నిలుస్తుంది."

ధర్మము అంటే న్యాయం, నీతి, నిజాయితీ, సమానత్వం, సత్యం వంటి విలువలు. ఆచరించు, అనుసరించు, రక్షించు.

నీ జీవితం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నా, నీతి-న్యాయం వదలక, వాటి మార్గంలో నడవాలి. ధర్మాన్ని వదిలినవాడు తన పుట్టిన నేలకే పరాయి అవుతాడు.

జెండా కాంతి వెలిగించో

జెండా - దేశ స్వేచ్ఛ, గౌరవం, ఐకమత్యానికి చిహ్నం.

కాంతి వెలిగించో ు దీపం వెలిగించు, వెలుగు నింపించు, అర్థం- ప్రాణం పోయు.దేశ జెండా కేవలం వస్త్రపు ముక్క కాదుబీ అది ప్రతి పల్లె, ప్రతి మనిషి జీవితం వెలిగించే కాంతిగా ఉండాలి. పేదరికం, అజ్ఞానం, అసమానత్వం తొలగితేనే ఆ జెండా నిజంగా ప్రకాశిస్తుంది.

"ధర్మాన్ని పాటించుబీ సమాజంలో న్యాయం, సమానత్వం నిలుపుకో. అలా చేస్తేనే మన జెండా కాంతి ప్రతి ఇంటి మీద, ప్రతి మనసులో వెలుగుతుంది."

# మహాదేవపూర్ మండలంలో పర్యటన చేసిన రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

మహాదేవపూర్ మండలంలో పర్యటన చేసిన రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బొమ్మాపూర్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి , సీనియర్ నాయకులువేమూనూరి రవీందర్ రెడ్డి కూతురు వివాహ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మన పెద్దలు, సీనియర్ నాయకులు ఇచ్చిన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి బలమైంది. కుటుంబ సభ్యుల సంతోషంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. అలాగే స్థానిక నాయకులు, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ జెండాను అవమాన పరిచిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

అనంతపురం జిల్లా,గుత్తి గుత్తి పట్టణంలో జాతీయ జెండాకు అవమానం. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గుత్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పై ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల సాక్షిగా జాతీయ పతాకానికి అవమానం జరిగింది. భారత దేశానికి ఎందరో మహాత్ముల ప్రాణ త్యాగాలతో సంపాదించుకున్న స్వాతంత్ర చిహ్నాన్ని ప్రభుత్వ ఉద్యోగులు ఉండి తల కిందులుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం విమర్శకు కారణమైంది. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులు



జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం వహించడం భారత దేశానికే అవమానమని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# తెలంగాణ జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి సీఎం రేవంత్ రెడ్డి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

తెలుగు రాష్ట్రాలకు మరో అల్పపీడనం ఉంది ఏపీ, తెలంగాణ,వాతావరణం శాఖ ఇప్పటికే అలర్ట్ చేసింది, రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ వెల్లడించింది, ఉపరితల చక్రవాత ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని.. ఆగస్టు 16 నుంచి 19 వ తేదీ వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, హైదరాబాద్ వాతావరణ శాఖ తెలి పింది. ఇవాళ జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. రేపు ఆదివారం అదిలాబాద్ భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, హన్మకొండ, వరంగల్, మహబూబ్ బాద్, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది.

జిల్లాలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలి సీఎం రేవంత్ రెడ్డి!

భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతా ధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించా లని సూచించారు.



వాగులు పొంగే ప్రమాద మున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ఆయన లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు.రాష్ట్రంలోని జలాశ యాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనేలా వ్యవహరించాలన్నారు.

వివిధ ప్రాజెక్టులు, రిజర్వా యర్ల నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలని, పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్? రెడ్డి అధికారులకు సూచించారు. నీరు నిలిచిన వంతెనలు, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, నగర, పురపాలక, గ్రామ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు

# "ములుగు జిల్లాలో చారిత్రాత్మక అరుదైన ఘట్టం....!"

### తండ్రి కలెక్టర్ ఆఫీసు వేదికపై..!
### కొడుకు ఐటిడిఏ ఆఫీస్ వేదికపై..!
### నీతి నిజాయితీకి నిలువెత్తు
### సాక్ష్యంగా నిలిచిన 'ఉత్తమ పురస్కారాలు'





**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 16:**

ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీసులో సుదీర్ఘకాలంగా నీతి నిజాయితీతో అంకితభావంతో సేవలందిస్తున్న మాట్ల బిక్షపతికి ఉత్తమ ఉద్యోగి అవార్డు. ఏటూరు నాగారం గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏలో కేవలం అతికొద్ది కాలంలోనే తన ప్రతిభ చాటిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్ల ప్రసాద్ కు ఉత్తమ అవార్డు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తండ్రి - కొడుకులు వేర్వేరు వేదికలపై ఒకేసారి గౌరవ సత్కారం. నీతి, నిజాయితీ, అంకితభావమే ఉద్యోగ జీవితానికి బలం అని నిరూపించిన అరుదైన ఘట్టం.జిల్లా ఉద్యోగులకు, సమాజానికి ఆదర్శంగా నిలిచిన కుటుంబం.

ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా..!

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ములుగు జిల్లా ఈ సారి అరుదైన ఘట్టానికి వేదిక అయింది. ప్రజా సేవలో నిజాయితీ, అంకితభావం ఉంటే గుర్తింపు తప్పక లభిస్తుందని మరోసారి నిరూపించే సంఘటన అందరినీ కదిలించింది.

ఒకవైపు ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీసులో సుదీర్ఘకాలంగా సేవలు నీతి నిజాయితీ నిబద్ధతతో సేవలందిస్తున్న మాట్ల బిక్షపతి "ఉత్తమ ఉద్యోగి అవార్డు" అందుకోగా, మరోవైపు ఆయన కుమారుడు మాట్ల ప్రసాద్, ఏటూరు నాగారం గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా కేవలం అతికొద్ది కాలంలోనే ప్రతిభ చాటి "ఉత్తమ అవార్డు" అందుకున్నారు.

ఒకే జిల్లాలో తండ్రి - కొడుకులు వేర్వేరు వేదికలపై అవార్డులు అందుకోవడం ఉద్యోగ వర్గాల్లోనే కాకుండా జిల్లా ప్రజలలోనూ చర్చనీయాంశమైంది.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నాకు లభించిన ఈ అవార్డు చాలా గర్వంగా ఆనందంగా ఉంది అని, నా తండ్రి గత కొన్ని ఏళ్లుగా నీతి నిజాయితీతో పనిచేయడం నాకు ఆయనే స్ఫూర్తి. నేను కూడా ఆయన మార్గంలోనే నడుస్తున్నాను" అని ఆయన తెలిపారు.

సామాజిక మార్పు ఉద్యోగులతో సాధ్యం :

ఇలాంటి ఘట్టాలు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, సమాజానికి ఒక ప్రేరణాత్మక పాఠం. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, కష్టపడే నిబద్ధత ఉంటే సమయం వచ్చినప్పుడు గుర్తింపు తప్పదని ఈ సంఘటన స్పష్టంగా చూపిస్తోంది.

ములుగు జిల్లాలో చోటు చేసుకున్న ఈ ఘటన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక స్ఫూర్తి. అధికారాన్ని సంపాదన కోసం కాకుండా సేవ కోసం వినియోగించాలి అనే సూత్రాన్ని బిక్షపతి - ప్రసాద్ ఘనత మరోసారి వెలుగులోకి తెచ్చింది.

ఈ సంఘటన ద్వారా సమాజానికి ఒక స్పష్టమైన సందేశం చేరింది:

"నిజాయితీతో పనిచేసినవారిని చరిత్ర ఎప్పటికీ మరిచిపోదు."

"తండ్రి - కొడుకులు చూపించిన మార్గం ప్రతి ఉద్యోగి అనుసరించదగ్గ ఆదర్శం."

ములుగు జిల్లా గర్వకారణంగా నిలిచిన ఈ ఘట్టం, భవిష్యత్తులో మరిన్ని వేదికలపై ఇలాంటి నిజాయితీ పరులు వెలుగొందాలని అందరూ కోరుకుంటున్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణలో గందరగోళం..!

## ఆర్భాటం ఎక్కువ - ఆలోచన తక్కువ...!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 16: జిల్లాలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరగాల్సింది. కానీ ఆర్భాటం ఎక్కువ చేసి, సమన్వయం లేకపోవడంతో ఆ వేడుక విమర్శలకు గురైంది. బలరాం నాయక్, డా. మురళి నాయక్, డా. రామచంద్రు నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ ఎంపీ ఒద్దిరాజ్ రవి చంద్ర పటేల్ (గాయత్రి రవి) విగ్రహ ఆవిష్కరణ చేశారు. సేవాలాల్ మహారాజ్ కార్యక్రమాలకు పిలవని నేతలు, ఈసారి రెడ్డిలకు ఇచ్చిన గౌరవం ఇక్కడ గౌడ్స్‌కు ఇవ్వకుండా ఆహ్వానాలు పంపడంపై గౌడ్స్ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక గౌడ్ పెద్దలు, ప్రముఖ కుటుంబాలు, దివంగత నేతల కుటుంబాలకు గౌరవం ఇవ్వకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. గౌడ్స్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ వంటి ముఖ్య నేతలు హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. దివంగత గండు ఐలయ్య సతీమణి గండు సావిత్రమ్మ, పెరుమాండ్ల జగన్నాథం కుటుంబం, గండి మల్లికార్జున్, గండి సత్యనారాయణ కుటుంబాలకు ఆహ్వానం ఇవ్వకపోవడం లి"ఒంటి ఎద్దు పోకడ"లిగా అభివర్ణించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసినా, చందాలు ఇచ్చిన వారికే కనీస గౌరవం లేకపోవడం స్థానిక



గౌడ్స్ పెద్దలు ఆగ్రహానికి కారణమైంది. ఈ కార్యక్రమం ద్వారా గౌడ్స్ నేతలకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం, పెద్దలు, కుటుంబాలకు గౌరవం లేకపోవడం వల్ల కార్యక్రమం ఫ్లాప్ అయిందని ప్రజాభిప్రాయం. ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు: ప్రభుత్వాలు, నిర్వాహకులు గౌడ్ సమాజానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదనే భావన బలపడింది. ఇది కేవలం ఒక ఆవిష్కరణ కార్యక్రమం విఫలమవడమే కాదు, ప్రజాసమాజానికి, గౌడ్ నేతలకు పట్టింపు లేదని ప్రతిబింబించిన ఘట్టంగా నిలిచింది. "గౌరవం లేని ఆవిష్కరణ - గౌడ్ సమాజం ఆగ్రహం"

# ఐదేళ్ల బాలుడిపై లైంగిక దాడిఆపై హత్య చేసిన దుండగుడు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 16**

ఐదేళ్ల బాలుడిపై లైంగిక దాడి చేసి, హత్య చేసిన దారుణ ఘటన చోటుచేసుకుంది. రామంతాపూర్‌లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బాలుడు కనిపించడం లేదని ఈ నెల 12న తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా.. బిహార్‌కు చెందిన కమర్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని వారి పద్ధతిలో విచారించగా సమీపంలోని ముళ్ల పొదల్లో లైంగిక దాడి చేసి, హత్య చేసినట్టు అంగీకరించాడు.

# దసరా సెలవులు ఎప్పటి నుంచంటే?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్లో దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. ఏపీ అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఇచ్చారు. క్రిస్టియన్ మైనారిటీ విద్యా సంస్థలకు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు హాలిడేస్ ఉండనున్నాయి. అటు తెలంగాణలో సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు సెలవులు ఇచ్చారు. అలాగే టి జి లో సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పబ్లిక్ హాలిడే ఉంది.

## డాక్టర్ నమ్రత క్రిమినల్ కన్ఫెషన్ రిపోర్టులో కీలక అంశాలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 16**

ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసి సరోగసి పేరుతో దంపతులను మోసం చేసిన నమ్రత గర్భిణీలకు డబ్బుల ఆశ చూపి, ప్రసవం తర్వాత పిల్లల కొనుగోలు ఏపీలోని మహారాణిపేటలో 4 కేసులు, విశాఖ 2 టౌన్ పీఎస్ లో 2 కేసులు, గుంటూరు కొత్తపేటలో ఒక కేసు, తెలంగాణలోని గోపాలపురంలో 5 కేసులు విశాఖపట్నం, విజయవాడ, సికింద్రాబాద్ లో ఉన్న డాక్టర్లు, స్టాఫ్ తో కలిసి సరోగసి దందా పిల్లల కొనుగోలుపై నేరం ఒప్పుకున్న డాక్టర్ నమ్రత..

## తిరుమలకు ఫ్రీ బస్ స్కీమ్ వర్తించదు

### సప్తగిరి, గరుడ, ప్యాకేజీ టూర్ బస్సులకు మినహాయింపు - ఆర్టీసీ అధికారులు స్పష్టం



**తిరుపతి ప్రతినిధి, నివాస్ న్యూస్, ఆగస్టు 16:**

తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో ఎటువంటి ఫ్రీ బస్ స్కీమ్ వర్తించదని తిరుమల డిపో అధికారులు స్పష్టం చేశారు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, గరుడ ఏసీ, ప్యాకేజీ టూర్ సహా అన్ని ప్రత్యేక బస్సులకు ఈ పథకం అమలు కాకపోవడం గమనార్హం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ఫ్రీ ట్రావెల్ స్కీమ్ వర్తించదని అధికారులు తెలిపారు. అయితే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో మాత్రం ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించవచ్చని వివరించారు.

## యూరియా దొరకని దుస్థితి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 16**

యూరియా దొరకక రైతులు అష్ట కష్టాలు పడుతుంటే కానీ బి ఆర్ ఎస్ నాయకులు మాత్రమే నిజా నిజాలు తెలియకుండా కాంగ్రెస్ పార్టీ మీద నిందలు వేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ యూరియా కొరత చాలా ఉన్నందున ఎక్కువ మొత్తంలో యూరియా పంపించగలరని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరడం జరిగినది యూరియా కొరత వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం పంపించడం లేదు అది ముందు తెలుసుకోండిబి ఆర్ఎస్ నాయకులంత కాంగ్రెస్ ప్రభుత్వం నిందలు వేయడం తప్పు.బి ఆర్ఎస్ నాయకులు రైతులకు మాత్రం చేసింది ఏమి లేదు

## హిమాలయ ప్రాంత పర్యావరణ పరిరక్షణకు ఉద్యమిద్దాం

శ్రీనగర్:హిమాలయ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు తక్షణమే ఉద్యమించాల్సిన అవసరం ఉందని జమ్ముకాశ్మీర్ ప్రజానీకానికి సిపిఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి పిలుపునిచ్చారు. కిష్త్వార్ ప్రాంతంలోని చిసోటీ పద్దర్‌లో ఇటీవల కుండపోత కారణంగా70మందిచనిపోవడం,వందలాది మంది గాయపడిన నేపథ్యంలో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి కుల్గాం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న తరిగామి పర్యావరణ కమిటీకి ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ప్రకృతి విపత్తులకు మానవ తప్పిదాలే కారణమని ఆయన చెప్పారు. ప్రకృతిని ఒక వస్తువుగా మార్చిన దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.వైవిధ్యమైన పర్యావరణవాద స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. చిసోటి పద్దర్‌లో సంభవించిన క్లౌడ్ బరస్ట్‌పై ఆయన ఆందోళన వ్యకం చేశారు. హిమాలయ ప్రాంతంలోఆకస్మిక వరదలు,కొండచరియలు, మంచుపెళ్ళలు విరిగిపడడం వంటి ముప్పులు పొంచి వున్నందున మొత్తంగా వాతావరణ మార్పులపై, పర్యావరణ పరిరక్షణపై దృష్టి కేంద్రీకరించాల్సిన సమయం ఆసన్నమైందని తరిగామి పేర్కొన్నారు.

## వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మేడారంలో దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన**
**మంత్రి సీతక్క ఓట్లు వేయించుకోవడం కాదు**
**మేడారం గ్రామాన్ని అభివృద్ధి పరచండి**
**జంపన్న వాగుకు ఉన్న కరకట్టను ఎత్తుకు పెంచాలి**
**కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పడమే**
**తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు**
**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**



**ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 16**

భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం రోజున తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఆమె గ్రామస్తులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు పొంగిపొర్లడం వల్ల మేడారం చుట్టుపక్కల గల పంట పొలాలు భారీగా దెబ్బతిన్నాయని, రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మేడారం దగ్గర ఉన్న జంపన్న వాగుకు కరకట్ట ఎత్తు పెంచి చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను, మరియు సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నీళ్లు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆమె అన్నారు. మంత్రి సీతక్క కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని ఆమె ఎద్దేవా చేశారు. మంత్రి సీతక్క ఇక్కడి ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో ఈ ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిడం బాబురావు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామకమిటి అధ్యక్షులు గజ్జెల సమ్మయ్య, సీనియర్ నాయకులు, ఎండీ రఫిక్, సిద్దబోయిన నర్సింగరావు, ఇర్ప విజయ, మాదరి కేశవరావు, వాల్లేపు సారయ్య, గుర్రాల రాజిరెడ్డి, మెండు సమ్మిరెడ్డి, బేండల నర్సయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఇప్ప సతీష్, యూత్ నాయకులు ఆలం అర్జున్, చిడం సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఖబర్దార్ బడే నాగజ్యోతి, సీతక్కని విమర్శించే స్థాయి నీకు లేదని హెచ్చరించిన ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగమణి



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 16**

గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పార్టీ అధికార పాలనలో వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలు గుర్తుకురాలేదా. గత మీ ప్రభుత్వంలో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఎంత ఇచ్చారో జవాబివ్వండి. గత ప్రభుత్వంలో నువ్వు కూడా అత్యున్నత స్థాయిలోనే ఉన్నావ్ కదా, నువ్వు ములుగు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటి.? రా లెక్క తేలుద్దాం. సీతక్క అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఎంత అభివృద్ధి చేశారు నువ్వు గత ఐదేండ్లు అధికార పార్టీలో ఉండి ఎంత అభివృద్ధి చేశావ్ అనేది బహిరంగంగా కూర్చొని చర్చిద్దాం రా. జంపన్న వాగు కరకట్ట నీకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా ఇంద్రకీలాద్రి అమ్మవారికి ముక్కు పుడక ఇచ్చిన కేసీఆర్ , భద్రాచలం రాములవారికి పట్టు వస్త్రాలు ఇచ్చిన కేసీఆర్ మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు రాకుండా గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను అవమానించాడు. అప్పుడు నువ్వు ఏం చేశావ్, ఎందుకు ప్రశ్నించలేదు. అధికారంలో ఉన్నప్పుడు కరకట్ట ఎత్తు పెంచాలని గుర్తుకు రాలేదా. ఇంకోసారి కావాలని సీతక్క గారిని బద్నాం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పక్కగా నష్టపరిహారం అందిస్తాం శనివారం రోజు గోవిందరావుపేట మండల కేంద్రంలో మహిళా గ్రామ అధ్యక్షురాలు తోకల అహల్య ఆధ్వర్యంలో మహిళా నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి విచ్చేసి మేడారం పంట పొలాల గురించి బి.ఆర్.ఎస్.పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి కాంగ్రెస్ పార్టీ గురించి, మంత్రి సీతక్క గురించి మాట్లాడడం సిగ్గు చేటు అని అన్నారు. ఈ సందర్భముగా మద్దాలి నాగమణి మాట్లాడుతూ గత పదేండ్లు అధికార పార్టీలో ఉన్నప్పుడు బడే నాగజ్యోతి వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలకు ఎంత మేరకు నష్టపరిహారం చెల్లించారో చెప్పాలని, అధికార పార్టీలో ఉండి కూడా ఏ ఒక్కనాడు రైతుల గురించి కానీ రైతుల కష్టాల గురించి కానీ ఆలోచించని నాగజ్యోతి నేడు రైతుల పంట పొలాల నష్టాల గురించి మాట్లాడడం సిగ్గు చేటు అని అన్నారు. 2023 వ సంవత్సరంలో అధిక వర్షాల వలన పెద్ద ఎత్తున ఇండ్లు, పంట పొలాలు కొట్టుకుపోయిన పట్టించుకొని నువ్వు నేడు రైతుల పంట పొలాల నష్ట పరిహారం గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని అన్నారు. కనీసం వరదల వలన మనుషుల ప్రాణాలు పోతున్న కూడా వారిని చూడడానికి కూడా రాని నువ్వు ఇవ్వాళా సీతక్క గురించి, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం దారుణం అని అన్నారు. నువ్వు అధికారంలో ఉన్నప్పుడు వరదల్లో చిక్కుకుని మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా కూడా ప్రకటించి ఆదుకొని నువ్వు సీతక్కగురించి మాట్లాడుతున్నావా అని అన్నారు. సీతక్క గారు ములుగు జిల్లా అధికారులతో అనునిత్యం వారితో వర్షాల గురించి, ముంపు ప్రాంతాల గురించి చర్చిస్తూనే ఉంటూ, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉంటుందని, గత ఏడాది వర్షాల వల్ల ప్రాణ నష్టం జరగొద్దని అధికారులను అప్రమత్తం చేసి, ఎప్పటికప్పుడు ములుగు జిల్లాలోని ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉండాలని అధికారులకు సూచిస్తూనే ఉన్నారని, అయిన కూడా ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరికి తక్షణమే వారి కుటుంబాలకు తలో ఐదు లక్షల రూపాయల చెక్కులను అందజేసింది అని గుర్తుకు తెచ్చుకోండి అని అన్నారు. సీతక్క మాటల నాయకురాలు కాదు మీలాగా, హైదరాబాద్ ను సింగపూర్ చేస్తా, వరంగల్ నగరాన్ని ఇస్తాంబుల్ చేస్త అన్నట్లే ఉంటాయి మీ మాటలు అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల కోసం అండగా నిలబడే పార్టీ వరదల వలన నష్టపోయిన పంటపొలాలకు ఖచ్చితంగా నష్ట పరిహారం అందజేస్తాం అని అన్నారు.

## రోజుకు 2తో 15 లక్షల ప్రమాద బీమా..!

### పోస్ట్ ఆఫీస్ లో నూతన పథకం..!





**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 16:**

తపాలా శాఖకు చెందిన ద్వారా, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంతో లభించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్. వార్షిక ప్రీమియం 549కి ?10 లక్షలు, 749కి ?15 లక్షల కవర్. వయస్సు సాధారణంగా 18 - 65 సంవత్సరాలు. ఈ స్కీమ్ ఐ పి పి బి ఖాతాదారులకు అందుబాటులో ఉంటుంది.

ముఖ్యాంశాలు (సింపుల్‌గా)

ప్రీమియం / కవర్:

549/సంవత్, రోజుకు 1.50 10 లక్షలు 749/సంవత్, రోజుకు 2.05 15 లక్షలు.

వయస్సు అర్హత: సాధారణంగా 18–65 (గ్రూప్ పాలసీ నియమాల ప్రకారం).

ఎవరికి లభ్యం: కస్టమర్లు (తపాలా/ చానెల్స్ ద్వారా చేరిక).

ఏమేమి కవర్ అవుతాయి?

కచ్చితమైన బెనిఫిట్‌లు భాగస్వామ్య ఇన్సూరర్/వేరియంట్‌పై ఆధారపడి ఉంటాయి. క్రిందివి ఐ పి పి బి ప్రకటనల్లో/సాధారణ పాలసీ డాక్యుమెంట్లలో కనిపించిన ముఖ్య అంశాలు:

యాక్సిడెంట్ డెత్ 100% సం.ఇన్స్యూర్డ్.

పాలసీ షరతుల ప్రకారం విభాగాల వారీ చెల్లింపులు.

హాస్పిటల్ – ఓ పి డి సపోర్ట్ ( ఇతర వేరియంట్‌లో): ఐ పి డి వరకు 60,000, ఓ పి డి వరకు ?30,000

హాస్పటల్ ఖర్చు: రోజుకు 1,000 (గరిష్టం 10 రోజులు)

చదువుల మొత్తం: గరిష్టం 1,00,000 (గరిష్టం ఇద్దరు పిల్లలకు)

ట్రాన్స్పోర్ట్: గరిష్టం 25,000బీ ఇతర ఖర్చులు 5,000.

ఇతర అడాన్‌లు ( అభి ఆక్టివ్ సెక్యూరిటీ ప్లాన్‌లో సాధారణంగా): రోడ్ అంబులెన్స్, ఫ్యూనరల్/రిపాట్రియేషన్, బ్రోకెన్ బోన్స్, కోమా/బర్న్ బెనిఫిట్స్, టీటీడీ వీక్లీ బెనిఫిట్ వంటి ఆప్షన్స్. ఖచ్చిత లభ్యత పాలసీ వేరియంట్‌పై ఆధారితం.

ఏమేం కవర్ కాదు? (సాధారణ ఎక్స్‌క్లూజన్స్)

ఉద్దేశపూర్వక గాయాలు/ఆత్మహత్య ప్రయత్నం, మత్తు పదార్థాల ప్రభావం, నేరప్రవర్తన, యుద్ధ/దంగాలు, ప్రమాదకర క్రీడలు మొదలైనవి పాలసీలో సాధారణంగా మినహాయింపు. ఖచ్చిత జాబితా పాలసీ వర్డింగ్‌లో చూసేయాలి.

ఎలా జాయిన్ అవ్వాలి?

1. ఐపిపిబి ఖాతా ఉండాలి/ఓపెన్ చేయాలి.
2. సమీప తపాలా కార్యాలయం/ ఐపిపిబి సెంటర్ వద్ద లేదా ఐపిపిబి ఛానెల్స్ ద్వారా ఎన్‌రోల్ చేయండి.
3. సుమ్ ఇన్స్యూరెన్స్ ఎంపిక (?10ల/?15ల) చేసి వార్షిక ప్రీమియం చెల్లించండి. పాలసీ సర్టిఫికేట్/పాలసీ నంబర్ తీసుకోండి.

క్లెయిమ్ ప్రాసెస్ – ఓవర్‌వ్యూ

ప్రమాదం జరిగిన వెంటనే ఇన్సూరర్‌కు నోటిఫై చేయాలిబీ సమయ పరిమితి/డాక్యుమెంట్లు పాలసీలో ఉంటాయి.

సాధారణంగా అవసరం: క్లెయిమ్ ఫారం, ఐడి/ఏజ్ ప్రూఫ్, ఎఫ్ ఐ ఆర్/మెడికో–లీగల్ పేపర్స్, ట్రీట్‌మెంట్ రికార్డ్స్ వంటివి. కొన్నిసార్లు 30 రోజుల్లోపే డాక్యుమెంట్లు సమర్పణ అవసరం. ఖచ్చిత టైమ్‌లైన్లు పాలసీ వర్డింగ్‌లో చూడండి.

ఇతర ఇన్సూరర్లు కూడా భాగస్వాములు కావచ్చు

దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఐపిపిబి టాటా ఏఐజి రిలయన్స్, బజాజ్ వంటి ఇన్సూరర్లతో కూడ భాగస్వామ్యం చేస్తోందిబీ అందుకే బెనిఫిట్స్/యాప్–సేవలు స్వల్పంగా మారవచ్చు. మీ సర్కిల్‌లో ఏ ఇన్సూరర్ ఉన్నాడో చెక్ చేయండి.

PMSBYతో పోల్చితే?

(ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన): ప్రభుత్వ మద్దతు గల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌బీ వయస్సు 18–70- ప్రీమియం సాధారణంగా ?20 (కొన్ని బ్యాంకులు ?19/?20 చూపిస్తాయి)బీ కవర్: ?2 లక్షలు ఏ డి లేదా పి టి డి ?1 లక్ష పి పి డి బ్యాంక్/తపాలా సేవింగ్స్ అకౌంట్ నుంచి ఆటో–డెబిట్.

IPPB-GPA (?749/-549): ప్రీమియం ఎక్కువైనా కవర్ 5–7.5 రెట్లు పెద్దది (?10ల/15ల), పైగా ఓ పి డి లేదా ఐ పి డి సపోర్ట్, హాస్పిటల్ క్యాష్, ఎడ్యుకేషన్ బెనిఫిట్ లాంటి అదనపు సౌకర్యాలు వేరియంట్‌పై లభ్యమయ్యే వీలుంది.

రెండింటినీ కలిపి ఉంచుకోవచ్చు పి ఎం ఎస్ బి వై నీ బేస్‌గా, ఐపిపిబి– జిపిఏ ని హయ్యర్ సంవత్సరం ఇన్సూరెన్స్ కోసం.

ఎవరికి బాగా పనికివస్తుంది?

రోజూ బయట పనులు/ట్రావెల్ ఎక్కువగా చేసే వారు

అల్రెడీ లైఫ్/హెల్త్ పాలసీలు ఉన్నా, యాక్సిడెంట్ కవర్ తక్కువగా ఉన్నవారు

కుటుంబం కోసం పెద్ద సం.ఇన్స్యూర్డ్ కావాలనుకునే వారు (?10–15ల)

కొనుగోలు ముందు చెక్‌లిస్ట్

మీ సర్కిల్‌లో ఏ ఇన్సూరర్ ఉందో, బెనిఫిట్స్/ఎక్స్‌క్లూజన్స్ ఏమిటో పాలసీ తప్పనిసరిగా చూడండి.

నామినీ వివరాలు సరిగ్గా అప్‌డేట్ చేయండి.

రివెన్యువల్ ప్రతి సంవత్సరం తప్పకుండా చేయండి.

## ములుగు జిల్లా ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం మంత్రి సీతక్క

**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 16**

ములుగు అంటేనే ఒక స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన ప్రదేశం జంగాల పల్లి - రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి సుందరీకరణ పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క జంగాలపల్లి–రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న మేడారం మహాజాతరకు రూ.135 కోట్ల తో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పర్యాటక అభివృద్ధి లో భాగంగా 6 కోట్లతో పలు జంక్షన్ లో సింబల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 5 కోట్ల రూపాయలతో మేడారం జంపన్న వాగు పై సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుంది అని ఇలా పర్యాటకులను ఆకట్టుకునేలా అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని



మంత్రి అన్నారు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జంపన్నవాగు వరద ఉధృతినీ పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్

తాడ్వాయి మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 16 మరో రెండు , మూడు రోజులు భారి నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు , యువజన నాయకులు,గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉండాలనికోరారు.శనివారంరోజున తాడ్వాయి మండలం , పడిగపూర్ లోలేవల్ బ్రిడ్జి నీ పరిశీలించిన అనంతరం , నార్లపూరు లోలేవల్ కాజ్ వే ను , మరియు జలగలంచ వరద ప్రవాహాన్ని మరియు , మేడారం జంపన్నవాగు వరద ప్రవాహన్నీ పరిశీలించిన అనంతరం జంపన్నవాగు వద్ద కొబ్బరీ కాయ కొట్టి గంగకు పసుపు, కుంకుమ సమర్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు పైదాకుల అశోక్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే



దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు , రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ , జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేమ్ లచ్చు పటేల్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ , కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నాగమణి , గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడగు వెంకటకృష్ణ , వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల ఎల్లారెడ్డి , పెండెం శ్రీకాంత్ , మండల నాయకులు బండారి చంద్రయ్య , మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధాబోయిన రానా రమేష్ , తుమ్మల మల్లేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.